RNI-TELTEL/2017/72695

శుభ తెలంగాణ

3 జూన్ 2023

శనివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :88

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

### తెలంగాణ అంటే హైదరాబాద్ ఒక్కటే కాదు..

## అందరూ అభివృద్ధి చెందాలి

హైదరాబాద్ సహజసిద్ధ అనుకూలతతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్న తమిళిసై

'జై తెలంగాణ' అనేది నినాదం మాత్రమే కాదని, ఆత్మగౌరవ చిహ్నమని వ్యాఖ్య

సరికొత్త రాష్ట్రాన్ని ఆవిష్కరించుకుందామని ప్రజలకు పిలుపు



వివరాలు 2లో..

### ఉద్యమ నాయకత్వం చారిత్రాత్మకం..

# నా జన్మధన్యమైంది..

## తెలంగాణ దశాబ్ది వేడుకల్లో సీఎం కేసీఆర్

గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించిన సీఎం

సెక్రటేరియట్ లో జాతీయ జెండాను ఎగరవేసి, గౌరవ వందనం స్వీకరణ

ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం పాటుపడుతోందని వెల్లడి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలోఇప్పుడు కరెంట్ కోతలు లేవని ఎటూ చూసిన వరి కోతలే ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర అవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. 60 ఏళ్ల పాలనలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా విద్యుత్ సమస్యను పరిష్కరించలేదని, కానీ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో కొద్దిరోజుల్లోనే ఆ సమస్యకు పరిష్కారం చూపించామని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం క్రాఫ్,పవర్ హాలీడేలు లేవని చెప్పారు. తలసరి ఆదాయంలో పెద్ద రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉందని చెప్పిన సీఎం కేసీఆర్ .. ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ మోడల్ ను కోరుకుంటున్నారని చెప్పారు. తక్కువ సమయంలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ప్రతి రంగంలోనూ తెలంగాణ టాప్ లో ఉందన్నారు, ఉద్యమ తెలంగాణ ఉజ్వల తెలంగాణగా మారిందని వెల్లడించారు. మన పథకాలను వేరే రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల టైమ్ లో ఇంటింటికి నల్లా నీళ్లిచ్చి మాట నిలబెట్టుకున్నామని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించడంలో తెలంగాణ టాప్ లో ఉందని కేసీఆర్ తెలిపారు. మిషన్ కాకతీయ వంద శాతం సక్సెస్ అయిందని చెప్పారు. దళితభంధు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని చెప్పారు.

వివరాలు 2లో..



## రేవంత్ రెడ్డిలా పార్టీలు మారడం నాకు చేతకాదు

రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ విమర్శలు

రేవంత్ పార్టీ ఎలా నడుపుతున్నారో కాంగ్రెస్ సీనియర్లను అడిగితే తెలుస్తుందని ఎద్దేవా

ఓటుకు నోటు తరహాలో డబ్బులు పంచడం తనవల్ల కాదని పరోక్ష వ్యాఖ్యలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిలా పార్టీలు మారడం తనకు చేతకాదని అన్నారు. రేవంత్ రెడ్డి పార్టీ ఎలా నడుపుతున్నారో జానారెడ్డి, కోమటిరెడ్డి,

వివరాలు 2లో..

## పొంగులేటికి కేఏ పాల్ ఆహ్వానం..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో రాజకీయ సమీకరణా లు వేగంగా మారిపోతున్నాయి. ఖమ్మం జిల్లా నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రజాశాంతి పార్టీలో చేరాలని ఆ పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆహ్వానించారు.

వివరాలు 2లో..



## ఇమ్రాన్ ఖాన్ రూ.1500 కోట్ల పరువు నష్టం దావా

- గత నెలలో తన అరెస్ట్ వల్ల తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లిందన్న ఇమ్రాన్
- తనను అరెస్ట్ చేయడానికి పాకిస్థాన్ రేంజర్లను ఉపయోగించారని విమర్శ
- లీగల్ నోటీసులు పంపినట్లు చెప్పిన ఇమ్రాన్ ఖాన్

వివరాలు 2లో..



## ఫేక్, స్పామ్ ఫోన్ కాల్స్‌పై కేంద్రమంత్రి హెచ్చరిక

- గుర్తు తెలియని నెంబర్ల నుండి ఫోన్ వస్తే లిఫ్ట్ చేయవద్దని సూచన
- టెలికం శాఖ చర్యల వల్ల స్పామ్, సైబర్ మోసాలు తగ్గాయని వ్యాఖ్య
- గుర్తు తెలియని నెంబర్ నుండి మెసేజ్ వస్తే వ్యక్తిని నిర్ధారించుకోవాలని సూచన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మొబైల్ ఫోన్లకు గుర్తు తెలియని నెంబర్ల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రజలకు

వివరాలు 2లో..

## రాకెట్‌లా దూసుకెళ్తున్న పాకిస్థాన్ ద్రవ్యోల్బణం!

### 37.97 శాతానికి చేరుకున్న పాకిస్థాన్ ద్రవ్యోల్బణం

### అల్లాడిపోతున్న పేద, మధ్య తరగతి ప్రజలు

### నెల రోజులకు సరిపడా మాత్రమే విదేశీ మారక నిల్వలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఆర్థిక పతనం అంచుకుని చేరుకుని నానా కష్టాలు పడుతున్న పాకిస్థాన్‌లో ఇప్పుడు ద్రవ్యోల్బణం రాకెట్‌లా దూసుకెళ్తోంది. మే నెలలో వార్షిక ద్రవ్యోల్బణం ఏకంగా 37.97 శాతానికి ఎగబాకినట్టు అధికారిక డేటా వెల్లడించింది. నిల్వ ఆహారాలు, రవాణా ధరలు మే 2022 కంటే 50 శాతానికి పైగా పెరిగాయి. గత 12 నెలల్లో సగటు ద్రవ్యోల్బణం 29.16గా ఉన్నట్టు పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాలు చెబుతున్నాయి.



వివరాలు 2లో..




### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ స్టార్ట్..

## సీఎస్‌కు సీఈసీ కీలక ఆదేశం..

- త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు
- ఆయా రాష్ట్రాల్లో బదిలీలు, పోస్టింగులపై నివేదిక ఇవ్వాలన్న సీఈసీ
- ఎన్నికల అధికారులు సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తించడంపై నిషేధం
- ప్రస్తుతం ఉన్న పోస్టులో మూడేళ్లకు మించి ఉండరాదని నిబంధన

వివరాలు 2లో..



## ఉద్యమ నాయకత్వం చారిత్రాత్మకం..

# నా జన్మధన్యమైంది..

గృహలక్ష్మీ పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 3లక్షలు అందస్తామని కేసీఆర్ తెలిపారు. జూలై నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. పోడు భూములు అందించాక వారికి కూడా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తామని కేసీఆర్ తెలిపారు.
ఉద్యమ నాయకత్వం చారిత్రాత్మకం.. నా జన్మధన్యమైంది..
తెలంగాణ దశాబ్ది వేడుకల్లో సీఎం కేసీఆం
"తొలిదశ ఉద్యమాన్ని ఆంధ్రా పాలకులు కుట్రలతో అణచివేశారు.. దీంతో జనాల్లో అలముకున్న నిర్వేదాన్ని బద్దలు కొడుతూ 2001లో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఈ ఉద్యమానికి నాయకత్వం వహించే చారిత్రాత్మక బాధ్యత నాకు లభించింది. దీంతో నా జీవితం ధన్యమైంది" అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగరవేసి, భద్రతా బలగాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. మలి దశ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు ఒక్కటిగా తెలంగాణ సాధించుకునేందుకు పోరాడారని చెప్పారు. శాంతియుతంగా జరిగిన ఉద్యమంలో మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు కలిసి నడిచారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని సీఎం చెప్పారు. రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ చేసిన అమరులకు కేసీఆర్ నివాళులు అర్పించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద సీఎం కేసీఆర్ అమరవీరులకు నివాళులు అర్పించారు. 2014లో తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిర్మించిన ప్రాజెక్టులను ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వివరించారు. రాష్ట్ర ప్రజల కోరికలను, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేందుకు చేసిన, చేస్తున్న కృషిని పేర్కొన్నారు. ప్రతీ రంగంలోనూ యావత్ దేశం నివ్వెరపోయేలా ఫలితాలను సాధిస్తూ అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోందని సీఎం కేసీఆర్ చెప్పారు.

### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ స్టార్ట్..

## సీఎస్‌కు సీఈసీ కీలక ఆదేశం..

**హైదరాబాద్** :మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికల సమయం సమీపించింది. ఈ నేపథ్యంలో, ఆయా రాష్ట్రాల్లో బదిలీలు, పోస్టింగులపై జులై 31వ తేదీ లోపు నివేదిక ఇవ్వాలని సీఈవోలకు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.
ఎన్నికల అధికారులు సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తించరాదని, ప్రస్తుతం ఉన్న పోస్టుల్లో మూడేళ్లకు మించి ఉండరాదని తాజా నిబంధనలు తీసుకువచ్చింది. క్రిమినల్ కేసులు లేవని అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అభ్యర్థుల్లో తమ బంధువులు లేరని కూడా అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది.

### తెలంగాణ అంటే హైదరాబాద్ ఒక్కటే కాదు..

## అందరూ అభివృద్ధి చెందాలి

**హైదరాబాద్** :'జై తెలంగా ణ' అనేది కేవలం ఒక నినాదం కాదని, ఒక ఆత్మగౌరవ చిహ్నమని తెలంగాణ గవర్నర్ తమిళిసై అన్నారు. అనేక రంగాల్లో తెలంగాణ ప్రత్యేకత చాటుకుంటోం దని చెప్పారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ మాట్లాడారు. తెలంగాణ వీరులకు జోహార్లు తెలిపిన గవర్నర్.. ఉద్యమకారులకు సన్మానం చేశారు. హైదరాబాద్ సహజసిద్ధ అనుకూలతతో వేగంగా అభివృద్ధి చెందుతోందని తమిళిసై అన్నారు. రాష్ట్రం అంటే హైదరాబాద్ ఒక్కటే కాదన్నారు. మారుమూల పల్లెలకు కూడా అభివృద్ధి ఫలాలు అందాలని వ్యాఖ్యానించారు. "నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలతోనే తెలంగాణ ఉద్యమం వచ్చింది. కొందరు మాత్రమే కాదు.. అందరూ అభివృద్ధి చెందాలి. జై తెలంగాణ అంటే కేవలం ఒక నినాదం మాత్రమే కాదు. జై తెలంగాణ అనేది ఆత్మగౌరవానికి చిహ్నం" అని చెప్పారు. తన జీవితంలో ప్రతి నిమిషం ప్రజల కోసమేనని తమిళిసై అన్నారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఖ్యాతి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి ఎన్ఆర్ఐలు చేయూత అందివ్వాలని కోరారు. సరికొత్త రాష్ట్రాన్ని ఆవిష్కరించుకుందామని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఘోర రైలు ప్రమాదంలో 50మంది మృతి..300 మందికి గాయాలు

ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో షాలిమార్-చెన్నై కోరమాండల్ ఎక్స్ప్రెస్ ఘోర ప్రమాదానికి గురైంది. కోరమండల్- యశ్వంత్పూర్-హౌరా ఎక్స్ ప్రెస్ తో ఢీకొట్టిన ఘటనలో సుమారు 50 మంది ప్రయాణికులు మరణించారు. 350 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కోరమండల్ పట్టాలు తప్పడంతో ఈ పెను ప్రమాదం సంభవించినట్టు రైల్వే అధికారులు నివేదిస్తున్నారు. నేటి (2జూన్) సాయంత్రం 7 గంటల సమయంలో షాలిమార్-చెన్నై కోరమాండల్ ఎక్స్ప్రెస్ 10-12 కోచ్ లు బాలేశ్వర్ సమీపంలో పట్టాలు తప్పాయి. ఎదురుగా ఉన్న ట్రాక్ పై పడిపోయాయి. కొంత సమయం తరువాత యశ్వంత్ పూర్ నుండి హౌరాకు వెళ్లే మరో రైలు పట్టాలు తప్పిన కోచ్ లలోకి దూసుకెళ్లింది ఫలితంగా దాని 3-4 కోచ్ లు పట్టాలు తప్పాయి - అని రైల్వే ప్రతినిధి అమితాబ్ శర్మ తెలిపారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ-



తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ ఘోర దుర్ఘటనలో మరణించిన కుటుంబాలకు తమ సంతాపాన్ని తెలియజేసారు. సహాయక చర్యలలో భాగంగా ప్రమాద స్థలికి బృందాలను పంపారు. ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ప్రమాద స్థలానికి చేరుకోవాలని స్పెషల్ రిలీఫ్ కమిషనర్ సత్యవ్రత సాహూ-రెవెన్యూ మంత్రి ప్రమీలా మాలిక్ లను ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లను ఘటనా స్థలానికి పంపినట్లు సౌత్ ఈస్టర్న్ రైల్వే అధికారి తెలిపారు. ఒడిశా డిజాస్టర్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (%ాణ=ూఖీ%)కు చెందిన నాలుగు యూనిట్లు.. %చీణ=ఖీ% మూడు యూనిట్లు .. 60 అంబులెన్స్లు క్షతగాత్రులను రక్షించే పనిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఒడిశా ప్రభుత్వం హెల్ప్ లైన్ నంబర్ 06782-262286ను జారీ చేసింది. రైల్వే హెల్ప్ లైన్ లు: 033-26382217 (హౌరా)- 8972073925 (ఖరగ్పూర్)- 8249591559 (బాలాసోర్) .. 044- 25330952 (చెన్నై).

## తప్పు మీడియా దగ్గర పెట్టుకొని రాజకీయాల్ని తిట్టటమా?



ఎవరు తక్కువ తినరుగా? అన్న మాట తరచూ రాజకీయాల్లో వినిపిస్తూ ఉంటుంది. రాజకీయాల కు సంబంధించి ప్రతి ఒక్కరూ ఏదో ఒక స్టాండ్ తీసుకుంటారు. అందుకు భిన్నంగా.. సాపేక్షంగా వ్యవహరిస్తూ న్యూట్రల్ గా వ్యవహరించే సెక్షన్ తక్కువగా ఉంటుంది. గతంలో మీడియాలో ఎక్కువ మంది అలాంటి తీరు ను ప్రదర్శించే వారు. దీంతో.. మీడియా అన్నంతనే ఒకలాంటి రెస్పక్టు ఉండేది. ఎప్పుడైతే.. పార్టీల కు మౌత్ పీసులు గా మీడియా మారిందో అప్పటి నుంచి లెక్కలు తేడా వచ్చేశాయి. మీడియా మీద గౌరవం తగ్గింది. గతంలో సందర్భానికి అనుగుణంగా.. అప్పటి ప్రజల మూడ్ కు తగ్గట్లుగా మీడియా సంస్థలు తమ వాదనను వినిపించేవి. ఉదాహరణ కు 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్ని గుర్తు తెచ్చుకుంటే.. నాటి విపక్ష నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి అవే ఆఖరి ఎన్నికలుగా ప్రచారం జరిగినవి. ఎందుకంటే.. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆయన.. ఎన్నికల కు ఏ మాత్రం సిద్ధంగా లేరు. అప్పటికే నాన్ స్టాప్ గా తొమ్మిదిన్నరేళ్ల పాటు ముఖ్యమంత్రి గా ఒక వెలుగు వెలిగిపోతున్న చంద్రబాబు ను ఎదుర్కొనటం ఎవరికి సాధ్యంకాదన్న వాదన వినిపించేది. ఇలాంటి వేళలో.. ఇప్పుడు పచ్చ మీడియా గా ముద్ర వేయించుకున్న కొన్ని మీడియా సంస్థలు అప్పట్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర కు ఇచ్చిన ప్రాధాన్యం.. ఆయన మాటల కు ఇచ్చిన విలువ అంతా ఇంతా కాదు. తన వ్యక్తిగత సంభాషణల్లో దివంగత వైఎస్ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ మీడియా సంస్థలు తన కు మద్దతు ఇవ్వటంపై హర్షం వ్యక్తం చేస్తూ.. వారు తనకెంతో సాయం చేశారని చెప్పేవారు. ఇప్పుడు ఇదే మాటను చెబితే.. ఎవరూ ఊరుకోరు. ఒప్పుకోరు. కానీ.. జరిగిన సంఘటనల కు సాక్ష్యంగా చాలామంది సీనియర్ జర్నలిస్టులు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోకూడదు.దలాంటి వైఎస్ అధికారం లోకి వచ్చిన తర్వాత.. తన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్ని తప్పు పట్టిన మీడియా కు పెట్టిన పేరు.. ఆ రెండు పత్రికలు. అలా మొదలైన తేడా తర్వాతి కాలంలో తానే సొంతంగా మీడియా సంస్థను ఏర్పాటు చేయటం తెలిసిందే. రాజకీయ పార్టీలు సొంతంగా మీడియా సంస్థల్ని ఏర్పాటు చేయటానికి వైఎస్ పునాది వేస్తే.. టీఆర్ఎస్ (ఇప్పటి బీఆర్ఎస్) అధినేత కేసీఆర్ మరో అడుగు ముందుకు తీసుకెళ్లారు. ఇక్కడ కొందరు సీపీఎం.. సీపీఐ పాత్ర ను ప్రస్తావించొచ్చు కానీ.. వారి మీడియా సంస్థల ప్రభావం శూన్యమన్నది మర్చిపోకూడదు. ఎప్పుడైతే రాజకీయ పార్టీలు సొంతం మీడియా సంస్థల్ని ఏర్పాటు చేసుకోవటం మొదలైందో.. వార్తల్ని రాసే విధానం.. తమ ప్రత్యర్థుల విషయాల్ని కవర్ చేసే విధానం మారిపోయింది. అంతకంతకూ ముదిరిపోయిన ఈ వ్యవహారాల్ని చూసినప్పుడు.. మిగిలిన వారు మడి కట్టుకొని కూర్చోలేరు కదా? న్యాయంగా.. ధర్మంగా పోయిన పాపాని కి తమ శత్రువుల్ని తామే తీసుకొచ్చామన్న భావన లో ఉన్న మీడియా సంస్థలు.. ఒక స్టాండ్ తీసుకోవటం మొదలు పెట్టాయి. దీంతో.. ఇప్పుడు మీడియా ముక్కలు చెక్కలు కావటం.. ఎవరు పడితే వారు ఇష్టారాజ్యంగా మాటలు అనేయటం వరకు వెళ్లింది.ఇదంతా చూసినప్పుడు.. తప్పు అంతా మీడియా దగ్గరే ఉంది.అలాంటప్పుడు రాజకీయాల్ని అనే అవకాశం లేదు కదా? రాజకీయాలు ఎప్పుడో తన విలువను.. విశ్వసనీయతను కోల్పోయాయి. అలాంటప్పుడు రాజకీయాల్ని నిందించటంలో అర్థం లేదు. మారింది మీడియానే. మొదట్లో ఒకలా.. తర్వాత ఇంకోలా. అలాంటప్పుడు రాజకీయాల్ని మీడియా వేలెత్తి చూపించటం వృథా ప్రయాసే కదా.

## భారీగా తగ్గనున్న వంట నూనెల ధరలు

**విజయవాడ:**ఎడిబుల్ ఆయిల్ కంపెనీ లు తమ నూనె ఉత్పత్తులపై గరిష్ట రిటైల్ ధరలను ని తగ్గించాలని ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ శుక్రవారం సూచించింది. గ్లోబల్ చమురు ధరలు తగ్గుదలను ఉదహరి స్తూ లీటరుకు రూ. 8 నుండి రూ. 12 తగ్గించాలని ఎడిబుల్ ఆయిల్ కంపెనీలను కోరింది. సాల్వెంట్ ఎక్స్ట్రాక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తో సహా ప్రధాన పరిశ్రమ సంస్థలతో జరిగిన సమావేశంలో ఖర్చు ప్రయోజనాలను తక్షణమే వినియోగదారులకు బదిలీ చేయాలని తెలిపింది. ప్రముఖ ఎడిబుల్ ఆయిల్ అసోసియేషన్‌లతో నెల రోజుల క్రితం జరిగిన సమావేశంలో... ముఖ్యమైన బ్రాండ్స్ శుద్ధి చేసిన సన్‌ఫ్లవర్ ఆయిల్, శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ పైన లీటరుకు రూ. 5 నుండి రూ. 15 తగ్గించే దిశగా సూచనలు చేసింది. ఆవనూనె, ఇతర తినదగిన నూనెలపై కూడా తగ్గించాలని పేర్కొంది. అంతర్జాతీయంగా ధరలు తగ్గుముఖం పట్టడం, ఎడిబుల్ ఆయిల్స్‌పై దిగుమతి సుంకం తగ్గడం వంటి ప్రయోజనాలను వినియోగదారులకు బదలీ చేయాలని కేంద్రం భావిస్తోంది.వంట నూనె ధరలు 2021-22లలో భారీగా పెరిగాయి. అంతర్జాతీయంగా 2022 జూన్ నుండి ఈ ధరలు తగ్గుతూ వస్తున్నాయి. అందుకు అనుగుణంగా దేశీయంగా వంట నూనెల ధరలు తగ్గాయి. అయితే అంతర్జాతీయ ధరలు తగ్గినంత వేగంగా దేశీయంగా ధరలు తగ్గడం లేదని కేంద్రం అభిప్రాయపడింది. కాబట్టి తక్షణమే ధరలు తగ్గించాలని పరిశ్రమ వర్గాలకు సూచించింది. లీటర్ పైన రూ. 8 నుండి రూ. 12కు తగ్గించాలని పేర్కొంది.

## రాకెట్‌లా దూసుకెళ్తున్న పాకిస్థాన్ ద్రవ్యోల్బణం!

- మొదటి పేజి తరువాయి

ద్రవ్యోల్బణం పెరుగుదల ప్రభావం పేదలు, మధ్యతరగతి కుటుంబాలపై దారుణ ప్రభావం చూపిస్తోందని, వారి ఆదాయం ఆవిరైపోతోందని కరాచీ ఫైనాన్షియర్ మొహమ్మద్ సోహైల్ తెలిపారు. పాకిస్థాన్‌లో ఏళ్ల తరబడి జరిగిన ఆర్థిక దుర్వినియోగం ఆ దేశాన్ని ప్రమాదపుటంచుల్లోకి తీసుకెళ్లింది. దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభం దీనికి మరింత ఆజ్యం పోసింది. ప్రతిపక్ష నేత, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను గత నెలలో అరెస్ట్ చేయడం దేశవ్యాప్తంగా తీవ్ర హింసకు దారితీసింది. కొన్ని రోజులపాటు మొబైల్ ఇంటర్నెట్‌ను బ్లాక్ చేశారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)తో ఒప్పందం చేసుకున్న 6.5 బిలియన్ డాలర్ల రుణం నెలల తరబడి నిలిచిపోయింది. మరోవైపు, పాకిస్థాన్ విదేశీ మారక నిల్వలు 4.2 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. ఈ సొమ్ము నెల రోజుల దిగుమతులకు కూడా సరిపోదు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి బయటపడే మార్గం తెలియక పాక్ ప్రభుత్వమే కాదు, ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. ప్రధానమంత్రి షెబాజ్ షరీఫ్ ప్రభుత్వం వచ్చే వారం వార్షిక బడ్జెట్ సమర్పించనున్న నేపథ్యంలో జూన్ 30తో ముగిసే ఏడాదికి ఇప్పటికే దాని వృద్ధి అంచనాను ఐదు శాతం నుంచి 0.3 శాతానికి తగ్గించింది.

## ఇమ్రాన్ ఖాన్ రూ.1500 కోట్ల పరువు నష్టం దావా

**హైదరాబాద్** :పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ రూ. 1500 కోట్ల పాకిస్థానీ రూపాయల పరువు నష్టం దావా వేసేందుకు సిద్ధమయ్యారు. నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరోపై ఈ కేసు వేయనున్నారు. గత నెల జరిగిన తన అరెస్ట్ వల్ల తన ప్రతిష్ఠ తీవ్ర భంగం వాటిల్లిందని చెబుతున్నారు. ఎన్ఏబీ చైర్మన్‌పై పదిహేను వందల కోట్ల పాకిస్తానీ రూపాయల పరువు నష్టం దావా వేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు లీగల్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. తన అరెస్ట్ వారెంట్ ప్రభుత్వ సెలవు రోజున జారీ అయిందని, దానిని ఎనిమిది రోజుల పాటు రహస్యంగా ఉంచారని, అల్ ఖదీర్ ట్రస్ట్ కేసులో విచారణను మార్చుతున్నట్లుగా తనకు సమాచారం ఇవ్వలేదని చెప్పారు. తనను అరెస్ట్ చేయడానికి పాకిస్థాన్ రేంజర్లను ఉపయోగించారని తెలిపారు. అరెస్ట్ వారెంట్ అమలు చేసిన తీరు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు పేర్కొన్నదని గుర్తు చేశారు. ఇస్లామాబాద్ కోర్టు ప్రాంగణంలో తన అరెస్ట్ తన ప్రతిష్ఠకు భంగం కలిగించడమే అన్నారు. నేను అవినీతి ఆరోపణలపై అరెస్టయ్యానని ప్రపంచానికి చూపించాలనుకున్నారని చెప్పారు. తాను ప్రతి సంవత్సరం చారిటీ కోసం పది బిలియన్ల పాకిస్థానీ రూపాయల్ని విరాళంగా అందుకుంటానని, తన నిజాయతీపై ఎప్పుడూ ప్రశ్న ఎదురు కాలేదన్నారు. కానీ ఇటీవలి తన అరెస్ట్ బోగస్ అన్నారు. నా ప్రతిష్ఠకు భంగం వాటిల్లినందున నా హక్కుల్లో భాగంగా పరువు నష్టం దావా ప్రక్రియను ప్రారంభిస్తానని చెప్పారు.

## ఫేక్, స్పామ్ ఫోన్ కాల్స్‌పై కేంద్రమంత్రి హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

సూచించారు. కేంద్ర టెలికం మంత్రిత్వ శాఖ తీసుకున్న చర్యల ఫలితంగా స్పామ్ కాల్స్, సైబర్ మోసాలకు సంబంధించిన కేసులు భారీగా తగ్గినట్లు చెప్పారు. తెలియని నెంబర్ల నుండి వచ్చే కాల్స్ కు ఎట్టి పరిస్థితుల్లో సమాధానం ఇచ్చే ప్రయత్నం చేయవద్దన్నారు. గుర్తించిన నెంబర్లకే స్పందించాలని సూచించారు. అదే సమయంలో గుర్తు తెలియని నెంబర్ నుండి మెసేజ్ వస్తే ఆ వ్యక్తి ఎవరో నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా తెలంగాణ

# అవతరణ దశాబ్ది వేడుకలు

**హైదరాబాద్** :తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. గ్రామగ్రామానా జరుగుతున్న ఈ వేడుకల్లో జనం ఉత్సాహంగా పాల్గొం టున్నారు. కలెక్టరేట్లతో పాటు ప్రభుత్వ కార్యా లయాలలో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరవీరులను గుర్తుచేసుకున్నారు. శాసనసభ ఆవరణలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, శాసన మండలి వద్ద చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సిరిసిల్ల కలెక్టరేట్ లో మంత్రి కేటీఆర్, సిద్దిపేట కలెక్టరేట్ లో మంత్రి హరీశ్ రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు స్థానికులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ప్రత్యేక ఉద్యమం నాటి సంగతులను గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణలో వచ్చిన మార్పులు, ఇక ముందు రావాల్సిన మార్పులపై నేతలు మాట్లాడారు. కరీంనగర్ లో జరిగిన వేడుకల్లో మంత్రి గంగుల కమలాకర్, ఖమ్మంలో పువ్వాడ అజయ్, నిజామాబాద్ లో ప్రశాంత్ రెడ్డి, జనగామలో ఎర్రబెల్లి దయాకర్ రావు, వనపర్తిలో నిరంజన్ రెడ్డి, సంగారెడ్డిలో మహమూద్ అలి, నిర్మల్ లో ఇంద్రకరణ్ రెడ్డి, మహబూబాబాద్ లో సత్యవతి రాథోడ్, మేడ్చల్ లో మల్లారెడ్డి, మహబూబ్ నగర్ లో శ్రీనివాస్ గౌడ్, సరూర్ నగర్ లో సబితా ఇంద్రారెడ్డి, మెదక్ లో తలసాని శ్రీనివాస్ యాదవ్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## పొంగులేటికి కేఏ పాల్ ఆహ్వానం..

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ అభివృద్ధి కొరకు పోరాడుతున్న వారందరూ తన పార్టీకి మద్దతు తెలపాలన్నారు. అందరూ రావలన్న కేఏపాల్.. రండి.. కలసి మాట్లాడుతాం.. మీరే నాయకులుకండని కేఏ పాల్ అన్నారు. బీసీ నాయకులైన ఈటల రాజేందర్, తలసాని శ్రీనివాస్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తన పార్టీలో చేరాలని కేఏపాల్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణకు 5 లక్షల కోట్లు అప్పులున్నాయన్న ఆయన తాను తప్పితే ఎవరూ అప్పులు తీర్చలేనని అన్నారు.

## రేవంత్ రెడ్డిలా పార్టీలు మారడం నాకు చేతకాదు

- మొదటి పేజి తరువాయి

జగ్గారెడ్డిని అడిగితే తెలుస్తుందని వ్యంగ్యం ప్రదర్శించారు. ఓటుకు నోటు కేసు తరహాలో డబ్బులు పంచడం తనవల్ల కాదని చురక అంటించారు.
తాము హుజూరాబాద్, దుబ్బాక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలిచామని, పార్టీ నడపడం రాకుంటే ఎలా గెలుస్తామని బండి సంజయ్ ప్రశ్నించారు. బీజేపీ గెలుపు ఒరవడిని కొనసాగిస్తుంటే, కాంగ్రెస్ ఓటమి పరంపర కొనసాగిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావడంలేదని విమర్శించారు. బీజేపీలో సీనియర్లు బాస్ లు అని, కాంగ్రెస్ లో హోంగార్డులని విమర్శించారు.

# తెలంగాణ ప్రజల 60 ఏండ్ల నెరవేర్చిన తల్లి సోనియమ్మ...





- తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్...తెలంగాణ తల్లి సోనియమ్మ...
- ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి...

**ఎల్బీనగం :**తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలని నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ అని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అదేశాలనుసారం ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని ప్రతి డివిజన్ పరిధిలో జెండా ఎగురవేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రతి డివిజన్ నుంచి డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఎల్బీనగర్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్బీనగర్ చౌరస్తాలో మల్ రెడ్డి రామ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకుంటుంటే చూసి తట్టుకోలేని సోనియమ్మ ఆ రోజు తెలంగాణ ప్రజలకు కానుకగా జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. కానీ నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యమకారులు, కళాకారులు, కవులు, అమరవీరుల కుటుంబాలు, కనుమరుగైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే తెలంగాణ వల్ల బాగుపడిందని రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ప్రజలు ఇంకా బానిసల్లానే బ్రతుకుతున్నారని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు.ఒక నిజాంలా, రజాకార్ లకు తీసిపోని విధంగా ప్రభుత్వం నడిపిస్తున్న కేసీఆర్ కు త్వరలోనే మరొక మారు కుటుంబ పాలన విముక్తి కోసం తెలంగాణ ప్రజలు కంకణ బద్ధులై కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్రం నుంచి పారదోలడం పక్కా అని అన్నారు. బంగారు తెలంగాణను ఆశించిన ప్రజలకు అప్పుల తెలంగాణను మిగిల్చాడని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పాలన తోటే అభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దిల్సుక్ నగర్ లోని రాజీవ్ చౌక్ వద్ద సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అక్కడి నుంచి గాంధీభవన్ లో తెలంగాణ తల్లి సోనియమ్మ కు కృతజ్ఞత సభలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన అన్ని డివిజన్ల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు

## బ్లడ్ బ్యాంక్ నిర్మాణాలు గవర్నర్ చేయూత...



**ఎల్బీనగర్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా లో నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్ నిర్మాణం కొరకు శుక్రవారం గవర్నర్ తమిళ్ సైన్ సౌందర్య రాజన్ 20 లక్షల రూపాయల డిడిని అందజేశారని రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ పెండ్యాల విజయకుమార్ తెలిపారు. ఆపద సమయంలో ఎంతోమందికి రక్తాన్ని అందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లాలో కూడా నూతన బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.సి.ఎస్ స్టేట్ చైర్మన్ అజయ్ మిశ్రా, ఐ.ఆర్.సి.ఎస్ సీఈఓ మదన్మోహన్ రావు, ఐ.ఆర్.సి.ఎస్ రంగారెడ్డి, చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువులకు పట్టు వస్త్రాలు.

- అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



**మహబూబాబాద్:** గూడూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నవ వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేయాలన్నా కోరిక మేరకు గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలంలోని ఎస్సీ కాలనీలో ఎల్లంకి రంజిత్ రాజేశ్వరి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. గూడూరు మండలంలో కాకుండా ఏ మండలంలోనైనా నూతన వధూవరులను ఆశీర్వదించి ఆ దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించే మహోన్నత నాయకుడు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాత్రమే అని గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీదురు వెంకన్న మండల కో ఆప్షన్ ఎం డి రహీం పాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు ఓగ్గుల విజయ్ మండల ప్రచారకార్యదర్శి భూక్య సురేష్ నాయక్ టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్ యాదవ్ రైతు కోఆర్డినేటర్ నూకల శ్రీనివాస్ యాదవ్ టౌన్ ఉపాధ్యక్షులు మండల కుమార్ యాదవ్ సీనియర్ నాయకులు నాగేలి శ్రీనివాస్ బోడ సూరయ్య జేరిపోతుల సాంబయ్య జన్ను సారయ్య బానోత్ బాన్య నాయక్ యువ నాయకులు. నీలం సతీష్ పోలేపాక వెంకట్రాం నరసయ్య హేచ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవ సంబురానికి సర్వం సిద్ధం

- అందంగా ముస్తాబైన రైతు వేదికలు
- అట్టహాసపు ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం



**ఇబ్రహింపట్నం,** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించనున్న రైతు దినోత్సవ సంబరానికి సర్వం సిద్ధం చేశారు.
ఈ వేడుకలను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గల 83 రైతు వేదికలను అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాల వెలుగులతో రైతు వేదికలన్నీ సరికొత్త శోభతో కళకళలాడుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం దశాబ్ది ఉత్సవాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది.
సాగు రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి అవలోకనం చేస్తూ, ముందస్తుగా పంటలు వేసుకోవాల్సిన ఆవశ్యకత, తదితర అంశాల గురించి సంబంధిత అధికారులకు రైతులకు అవగాహన కల్పించనున్నారు. అన్నదాత శ్రేయస్సే ధ్యేయంగా దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా కార్యక్రమాల ద్వారా చేకూరుతున్న ప్రయోజనాల గురించి లబ్దిపొందుతున్న ఆదర్శ రైతులు తమ అనుభవాలను వ్యక్తపర్చనున్నారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించేలా జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.
ప్రతి రైతు వేదిక వారీగా వివిధ విభాగాలకు ప్రత్యేక అధికారులను నియమించి, నిశిత పర్యవేక్షణ జరుపుతున్నారు. రైతులు అందంగా అలంకరించిన ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో ర్యాలీగా రైతు వేదికలకు తరలివచ్చేలా చర్యలు తీసుకున్నారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ అందరికీ ఆహ్వానాలు అందించారు.

**పండుగ వాతావరణంలో నిర్వహించాలి : కలెక్టర్**

రైతు దినోత్సవ కార్యక్రమాలను ప్రతి చోట పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ హరీష్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన సెల్ కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గ నోడల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులతో రైతు దినోత్సవ తుది ఏర్పాట్లపై సమీక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రణాళికాబద్ధంగా ఈ వేడుకను చేపట్టి సమిష్టి కృషితో విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు మమేకమవుతూ, రైతులందరూ తరలివచ్చేలా చూడాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఆయా విభాగాల వారీగా నియమించబడిన ఇంచార్జీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రైతులకు చిన్నపాటి ఇబ్బంది సైతం కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## బహుజనులకు సాధికారత అందించే ప్రజా తెలంగాణ మన లక్ష్యం కావాలి





- రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన
- రాష్ట్ర హెూంశాఖ మాజీ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్

జూన్ 2 'తెలంగాణ' రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోదర సోదరీమణులకు, ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు. తెలంగాణ ఏర్పడి 9 ఏండ్లు పూర్తయ్యాయి. 10వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ఈ సందర్భంలో తెలంగాణ సాకారం కావడంలో భాగస్వాములు అయినవారికి, త్యాగాలు, ఆత్మబలిదానాలు చేసిన వీరులకు రాష్ట్ర హెూంశాఖ మాజీ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ వందనాలు తెలిపారు.సందర్భంగా దేవేందర్ గౌడ్ ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ ఉద్యమానికి ఎనలేని ప్రాముఖ్యం ఉంది. తెలంగాణ అస్థిత్వ పోరాటంలో జెండాలు, అజెండాలు పక్కనపెట్టి అందరూ పాలు పంచుకొన్నారు. పోరాటాలు, త్యాగాలు చేసి లక్ష్యాన్ని సాధించారు. 'తెలంగాణ' ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావడంలో, తెలంగాణ హక్కుల పరిరక్షణలో నావంతు కృషి చేసినందుకు నాకు సంతోషంగా ఉంటుందని
అయితే, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను సాధించడం అన్నది ఓ మజిలీయే. తెలంగాణలో దశాబ్ధాలపాటు అణచివేతకు గురైన సబ్బండ వర్గాలు, బహుజనులకు మేలు జరిగినపుడే.. వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సాధికాతర పొందినపుడే.. అధికారంలోకి రాగలిగినపుడే 'ప్రజా తెలంగాణ' అవతరిస్తుంది. ఆ లక్ష్య సాధన కోసం అందరూ పునరంకితం కావాలని దేవేందర్ గౌడ్ కోరారు.





## అమరుల ఆత్మలు క్షోభించేలా కెసిఆర్ పాలన కొనసాగుతోంది



**తొర్రూర్ డివిజన్ :** తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రము లోని స్థానిక పట్టణము లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా ఈ రోజు తొర్రూర్ లో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యం లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు,చేయడం,జరిగింది.కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజక వర్గ ఇంఛార్జ్ పెదగాని సోమయ్య ముఖ్య అతిథి గా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాల ను తృణ ప్రాయం గా బలి దానం చేసిన అమరవీరుల ఆత్మలు క్షోభించేలా కెసిఆర్ పాలన కొనసాగుతోంది అని తెలిపారు.తెలంగాణ ఉద్యమాని కి వెన్ను పోటు పొడిచిన వారు,ఉద్యమం లో పాల్గొన్న విద్యార్థుల పై అక్రమ కేసులు పెట్టించిన వారి కి, సమైక్య వాది చంద్రబాబు నాయుడు అడుగుల కు మడుగులొత్తి ఉద్యమాని కి ద్రోహం చేసేనోళ్ళు,నకిలి తెలంగాణ వాదులు నేడు అధికారం అనుభవిస్తూ సిసలైన నిఖార్సయిన తెలంగాణ ఉద్యమ కారులను తుంగ లో తొక్కారు అని తెలిపారు.ఉద్యమ కారులను అడుగడుగునా అనుమానిస్తూ వారిని,దూరంగా,ఉంచుతున్నారు అని తెలిపారు.అమర వీరుల కుటుంబాల కు ఇంత వరకు కెసిఆర్ సర్కారు ఏ సాయం చేయలేదని,అమర వీరుల కుటుంబాల ఉసురు తగిలి కెసిఆర్ సర్కారు పతనం కావడం ఖాయమని జోస్యం చెప్పారు.స్వ రాష్ట్ర స్వప్నం సాకారం కావడం లో బిజెపి కీలక పాత్ర పోషించింది అని,గల్లీ నుండి ఢిల్లీ వరకు ఒకే మాట ఒకే బాట గా ఉండి ఉద్యమాని కి మద్దతు తెలిపి పార్లమెంట్ లో బిజెపి నేత సుష్మాస్వరాజ్ తెలంగాణ ప్రజల ఆకాంక్ష ను బలం గా వినిపించి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందే విధంగా పోరాటం చేసింది అని తెలిపారు.కార్యక్రమం లో బిజెపి జిల్లా కార్యదర్శి పరుపాటి రాంమోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్,పూసాల.శ్రీమాన్,15,వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,ఎస్ సి మోర్చ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంఛార్జ్ అలిసేరి రవిబాబు,అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, జలగం రవి,గట్ల భరత్,గంధం రాజు,పప్పుశెట్టి.సంతోష్,మహేష్,సోమన్న,తదితరులు,పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో అన్నార్తుల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి అన్న క్యాంటీన్




చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజన వసతి కల్పించారు. గడియార స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు విశేష స్పందన లభిస్తోంది. పేదలకు కడుపు నిండా తిండి పెట్టాలన్న మహోన్నత లక్ష్యంతో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. అన్న క్యాంటీన్ వద్ద నిత్యం వందల మంది నిరుపేదలు, పట్టణానికి వలస వచ్చిన కార్మికులు భోజనాలు చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా రుచికరమైన భోజనాలు అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ మెనూలో టమాట పప్పు, వంకాయ కూర, దోసకాయ చట్నీ, సాంబారు, పెరుగు, చల్లని నీరు అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా రోజూ 400 మంది అన్నార్తుల ఆకలి తీరుస్తున్నారు. పేదల ఆకలి తీరుస్తోన్న అన్న క్యాంటీన్... స్థానికుల మన్ననలు అందుకొంటుంది. పేదోడికి మళ్లీ పట్టెడన్నం పెడుతున్న ప్రత్తిపాటిని చిలకలూరిపేట పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అదృష్టంగా భావిస్తున్నానని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఆకలితో ఉన్న పేదల కడుపు నింపేందుకు ఎంత ఖర్చయినా భరిస్తామని ప్రత్తిపాటి తెలిపారు.

